క్లుప్తంగా

బీఎస్పీ పట్టణ అధ్యక్షుడిగా నరేష్



వర్ధన్నపేట: పట్టణ పరిధిలోని డీసీ తండాకు చెందిన బానోతు నరేష్‌ను బహుజన్ సమాజ్ పార్టీ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ నియోజకవర్గ అధ్యక్షుడు చాతల్ల వేణుగోపాల్ సోమవారం నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరుస్తూ బీఎస్పీని బలోపేతం చేసేందుకు అహర్నిషలు కృషిచేస్తానన్నారు.

నూతన కమిటీ

పర్వతగిరి: మండలంలోని చింతనెక్కొండలో భారత్ యువజన పరపతి సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా భూక్య రాములు, అధ్యక్షుడిగా బొల్లం రవి, ఉపాధ్యక్షుడిగా పుల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మామిండ్ల శ్రీను, సహాయ కార్యదర్శి బోనాల రాజు, కోశాధికారి కుడికాల అశోక్, ముఖ్య సలహాదారులు అక్కినపల్లి సతీష్‌కుమార్, కుడికాల శ్రీధర్, ధర్మోజు దేవేందర్, కోల కుమారస్వామి, జూలపెల్లి సురేష్‌కుమార్, ఆడిట్ కమిటీ సభ్యులు సుధీర్‌రావు, శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్



వర్ధన్నపేట: మండలంలోని నల్లబెల్లికి చెందిన జక్కి శ్రీకాంత్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తర్వులు జారీ చేయడంతో డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నియామకపత్రాన్ని సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా, కాకతీయ యూనివర్సిటీ వేదికగా రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు చేశానన్నారు. సామాజిక సేవలో భాగంగా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని పార్టీలో చేరిన తన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం తనకు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు క్విజ్‌పోటీలు

రాయపర్తి: ఈనెల 15న లంబాడీ జనవేదిక గీతం యూనివర్సిటీ హైదరాబాద్ సౌజన్యంతో క్విజ్‌పోటీలను నిర్వహించనున్నట్లు లంబాడీ జనవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సోములు నాయక్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15న పాలకుర్తిలో సైన్స్ ఉపయోగాలపై క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో ట్రైబల్ ఎస్టీ విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని కోరారు. విజేతలకు రూ.50 వేల వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. 7వతరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. పేరు నమోదుకు 7013602236–9963586737 సెల్‌నంబర్లను సంప్రదించాలని కోరారు.

విరాళం అందజేత

వర్ధన్నపేట: పట్టణంలోని పుస్కోస్ పాఠశాలలో మేరీ మాతా విగ్రహ ప్రతిష్టాపన కోసం రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ రాష్ట్ర కార్యదర్శి అన్నెపు రాజేంద్రం, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు చెన్న ఝాన్సీ సోమవారం పాఠశాల కరస్పాండెన్స్ సిస్టర్ మేరీ ఆంటోని, పాఠశాల ప్రిన్సిపాల్ డైసీలకు రూ.10 వేలు విరాళంను చెక్కు రూపంలో అందజేశారు.

పెద్దమ్మగుడికి భూమి పూజ

సంగెం: మండలంలోని పల్లారుగూడలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సింగారపు వేణు, ఉపాధ్యక్షుడు మేకల కుమారస్వామి, కార్యదర్శి ఇప్ప రాజు, కులపెద్దలు సతీష్, బుచ్చయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందిస్తాం

నల్లబెల్లి: ఖాతాదారులకు మరిన్ని సదుపాయాలతో మెరుగైన సేవలను అందిస్తామని స్థానిక ఏపీజీవీబీ మేనేజర్ జనార్దన్ అన్నారు. ఆర్థిక అక్షరాస్యత, బ్యాంక్ సేవలపై ఎఫ్ఎల్సీ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని దస్తగిరిపల్లిలో రాజమహేంద్రవరం కళాకారులు వి భూతి బ్రదర్స్ మెజీషియన్స్ షో, జానపద గీతాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన, జనరల్ ఇన్సూరెన్స్, తదితర పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత, ఫీల్డ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

రాయపర్తి : గ్రామాభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి కోరారు. పద్మశాలి కులస్తులకు అనుకూలంగా ఉండేందుకు కమ్యూనిటీ హాల్‌లో తన సొంత ఖర్చులతో బోరు సోమవారం వేయించినట్లు ఆయన తెలిపారు. ఆ సంఘం అధ్యక్షుడు బండ యాదగిరి, సభ్యులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ 'గృహలక్ష్మి'

- ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు



ఖానాపురం : కొత్తూరులో పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



చెన్నారావుపేట: సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖానాపురం: అర్హులైన ప్రతీ ఒక్కరికీ గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు మంజూరు అవుతుందని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. మండలంలోని కొత్తూరు, కొడ్డిమాటుతండ, మనుబోతులగడ్డతో పాటు పలు గ్రామాల్లో గృహలక్ష్మి పథకం కింద ఇళ్ల మంజూరైన నిర్మాణ పనులను సోమవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు భూస రమ అశోక్‌యాదవ్, వల్లెపు సోమయ్య, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: మండలంలోని శంకరంతండ, కోనాపురం గ్రామాల్లో గృహలక్ష్మి ఇంటి నిర్మాణ పనులను బీఆర్ఎస్ నాయకులు భూక్య శ్రీనివాస్ నాయక్, దొంగల రాజుకుమార్, సర్పంచ్ వెల్లె సుజాత, ఎంపీటీసీ గుండాల మహేందర్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో నాయకులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా గృహలక్ష్మి

దుగ్గొండి: రాజకీయాలకతీతంగా గృహలక్ష్మి పథకంలో అందరికి ఇళ్లు మంజూరు చేయిస్తామని ఎంపీపీ కాట్ల కోమల-భద్రయ్య అన్నారు. మండలంలోని అడవిరంగాపురంలో గృహలక్ష్మి పథకంలో భాగంగా కామాని శ్రవంతి ఇంటి నిర్మాణ పనులకు సోమవారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్నీ గ్రామాల్లో అర్హులైన వారందరికి గృహలక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్నారై శానబోయిన రాజుకుమార్, సర్పంచ్ కొండం రమాదేవి-విజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సింగతి కార్తీక్, మాజీ సర్పంచ్ గంటి నాగేశ్వర్‌రావు, భూసాని రమేష్, సముద్రాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న భరత్

నర్సంపేట : రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 5,089 పోస్టులకే ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం సరికాదని ఎస్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు బేతి భరత్ అన్నారు. ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది యువతీ, యువకులు టెట్‌కు అర్హత సాధించి నిరుద్యోగంతో బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం మొక్కుబడిగా భర్తీ చేయడంతో నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పూర్తి స్థాయిలో భర్తీ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. స్టూడెంట్ రేషియో కాకుండా సబ్జెక్టుల రేషియో ప్రకారం ఖాళీలను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్‌కుమార్, మండల అధ్యక్షుడు మంద శివ, నాయకులు సంతోష్, భరత్, గుగులోతు సందీప్, విష్ణు, భూక్య గణేష్, దావిద్, సల్మాన్, కార్తీక్, సాత్విక్, మహేష్, పాల్గొన్నారు.

బీమా చేసిన కుటుంబాలకు ఎల్ఐసీ అండ



బీమా వారోత్సవాల్లో పాల్గొన్న సిబ్బంది, ఏజెంట్లు

నర్సంపేట : జీవిత బీమా చేసిన కుటుంబాలకు సంస్థ అండగా ఉంటుందని ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ బి.వెంకట్‌రెడ్డి అన్నారు. జీవిత బీమా వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలో సంస్థ సిబ్బంది, ఏజెంట్లు బ్రాంచి కార్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమాదారుడు అకాల మరణం చెందిన సమయంలో మృతుని కుటుంబానికి బీమాను రెట్టింపు చేసి ఇస్తున్నట్లు తెలిపారు. 67 సంవత్సరాలుగా సంస్థ పాలసీదారులకు మెరుగైన సేవలను అందిస్తుందని తెలిపారు. అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ బి.పేర్రాజు, సీనియర్ అధికారులు టి.లక్ష్మి, శ్యాంసింగ్, రాములు, వికాసాధికారులు శ్రీనివాస్, రాజు, ఏజెంట్లు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేయాలని రైతుల ఆందోళన



అమీనాబాద్‌లో రోడ్డుపై ఆందోళన చేస్తున్న రైతులు

- వ్యవసాయ అధికారి కార్యాలయానికి తాళం
- వేచి చూసి వెళ్లిపోయిన రైతులు

చెన్నారావుపేట : చెక్కులు పంపిణీ చేయడం లేదని రైతులు మండలంలోని అమీనాబాద్ గ్రామంలో రోడ్డుపై సోమవారం ధర్నా చేపట్టారు. దీంతో వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ధర్నా వద్దకు పోలీసులు చేరుకుని వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. చెక్కుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. అలాగే వ్యవసాయ కార్యాలయానికి చెక్కుల కోసం వచ్చిన రైతులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేచి ఉన్నారు. అధికారులు రాకపోవడంతో తాళం తీసే పరిస్థితి లేదని నిరాశతో వెళ్లిపోయారు. ఈ విషయంపై వ్యవసాయ అధికారి సూర్యనారాయణను వివరణ కోరగా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం ఉండడంతో రాలేదని, ఏఈఓ బంధువు చనిపోవడంతో సెలవు పెట్టుకుందని తెలిపారు. అమీనాబాద్‌లో చెక్కుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

ఓటు హక్కుతో మంచి నాయకుడిని ఎన్నుకోవాలి



మాట్లాడుతున్న డీఏఓ శ్రీనివాసరావు

నర్సంపేట: రాబోయే ఎన్నికల్లో మన ఓటు అనే ఆయుధంతో ఒక మంచి నాయకుడిని ఎన్నుకుని మన భవిష్యత్‌ను మార్చుకోవాలని డీఏఓ శ్రీనివాసరావు, నోడల్ ఆఫీసర్ నర్సింహమూర్తి అన్నారు. పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఓటరు ప్రాధాన్యత, ఓటును ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, ఆన్‌లైన్, దరఖాస్తు ద్వారా చేసుకోవడం ఎలానో వివరించారు. ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీధర్, రమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యాబోధనకు శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న కొర్ర సారయ్య

నర్సంపేట రూరల్ : విద్యార్థులకు గుణాత్మక విద్యాబోధన చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతి కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు మండల నోడల్ అధికారి, శిక్షణ కోర్స్ డైరెక్టర్ కొర్ర సారయ్య అన్నారు. మండలంలోని మహేశ్వరం గ్రామంలోని శివాణి పబ్లిక్ స్కూల్‌లో సోమవారం మూడోదశ ఉన్నతిపై గణితం, తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు రావడానికి ఉన్నతి శిక్షణ దోహదపడుతుందన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అభ్యసన అభివృద్ధి పెంపొందించుటకు శిక్షణను ఉపయోగించుకోవాలన్నారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు విద్యాబోధనలో మెలకువలను నేర్చుకొని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ దారావత్ మంగ్య, పాఠశాల కరస్పాండెంట్ కంభంపాటి ప్రతాప్, ఆర్పీలు ఎండీ అజీజ్, రవి, శ్రీనివాస్, విటోబా, లోకేశ్వర్‌రావు, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లి సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఝాన్సిరెడ్డి

రాయపర్తి: మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన సర్పంచ్ లకావత్ సమ్మక్కభాస్కర్, వార్డు సభ్యులు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. సోమవారం సర్పంచ్‌తో పాటు బీఆర్ఎస్‌కు చెందిన వార్డు సభ్యులు బానోతు హుస్సేన్, లకావత్ సునిత, లలిత, తేజ, దేవేందర్‌లు ఝాన్సిరెడ్డి సమక్షంలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, ఓరుగంటి వెంకన్న, వల్లపు కుమార్ పాల్గొన్నారు.

వాళ్లు బీఆర్ఎస్ వాళ్లు కాదు

సర్పంచ్ లకావత్ సమ్మక్క బీఆర్ఎస్‌కు చెందిన వారీగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇంతకు ముందు కాంగ్రెస్‌లోనే గెలుపొందారని ఆ పార్టీలోనే కొనసాగుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్ అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండలపార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పీఏసీఎస్‌చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి పూస మధు, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

చెన్నారావుపేట: బీసీ కులవృత్తి లోన్ రాకపోవడంతో మానసికంగా కుంగిపోయి ఇటీవల మృతి చెందిన మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన మధు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నాయీబ్రాహ్మణ సంఘం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ ఎడ్ల మురళి డిమాండ్ చేశారు. సోమవారం మృతుని కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15 మందితో రిజిస్ట్రేషన్ చేసుకున్న సొసైటీలకు రూ. 15 లక్షలు ఇవ్వాలని కోరారు.

బిట్స్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రాం

నర్సంపేట రూరల్ : మండలంలోని మహేశ్వరం గ్రామంలోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల (బిట్స్)లో బీటెక్ లాటరల్ ఎంట్రీ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి హాజరై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల స్థాయిలో ఎంచుకున్న రంగంలో అడుగులు వేయాలని, అధ్యాపకుల సూచనలతో ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు, కళాశాల మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్ హరిహరన్, ట్రైనీ అండ్ ప్లేస్‌మెంట్ డీన్ డాక్టర్ విక్రమ్, విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ఏఓ సురేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించాలి



పర్వతగిరి: సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు



సంగెం: తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

పర్వతగిరి: తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లను పర్మనెంట్ చేసి కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రుక్మిణి, భవాని, లక్ష్మి, లత, అరుణ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

సంగెం: అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మనెంట్ చేసి కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షురాలు సత్యవతి డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ జి. రాజ్‌కుమార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఓదమ్మ, మమత, విజయ, వినోద, నీరజ, ఆయాలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌వీ అసత్యపు ప్రచారాలు

నెక్కొండ: దళిత బంధు, బీసీ బంధు, తదితర ప్రభుత్వ పథకాలు పార్టీలో చేరితే అందిస్తామని అధికార పార్టీ నాయకులు తప్పుడు హామీలు ఇస్తున్నారని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్ అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల పలు గ్రామాల నుంచి కాంగ్రెస్‌కు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. మండలంలో ప్రభుత్వ పథకాల ఆశ చూపించి, వినకపోతే ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ తమ పార్టీ కార్యకర్తలెవరూ బీఆర్ఎస్‌లో చేరలేదని పేర్కొన్నారు. సమావేశంలో సాయికృష్ణ, కిష్టయ్య, శ్రావణ్, ఉప్పలయ్య, నరేష్, భానుప్రకాశ్, దిలీప్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వాహనం బోల్తా.. పలువురికి గాయాలు

నెక్కొండ: ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఓ ట్రాన్స్‌పోర్టు వాహనం బోల్తా పడిన సంఘటనలో పలువురికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని అప్పల్‌రావుపేట శివారులో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్‌కు చెందిన బానోతు శ్రీను, రాంచంద్రు ద్విచక్రవాహనంపై కేసముద్రం మార్కెట్ వెళ్లి తిరుగు పయనమయ్యారు. నవతా ట్రాన్స్‌పోర్టు వాహనం వరంగల్ నుంచి నెక్కొండ మీదుగా విజయవాడకు వెళ్తోంది. ట్రాన్స్‌పోర్టు వాహనం వేగంగా వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. ద్విచక్రవాహనం అదుపు తప్పి పడిపోవడంతో వాహనదారులకు తీవ్రగాయాలు కాగా 108 వాహనంలో వరంగల్ తరలించారు. ట్రాన్స్‌పోర్టు వాహన డ్రైవర్ రాజశేఖర్‌కు గాయాలు కావడంతో నర్సంపేటకు తరలించారు.

ఆర్థికసాయం

చెన్నారావుపేట: మండలంలోని పాపయ్యపేటకు చెందిన పొన్నాల ఎల్లమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. కాగా బాధిత కుటుంబానికి డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్ గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి సోమవారం బాధిత కుటుంబానికి రూ. 20 వేలు అందించారు. ఆయన వెంట శ్రీనివాస్, సాగర్, అన్వేష్‌గౌడ్, శంకర్, యాకూబ్ ఉన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

చెన్నారావుపేట: మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్‌లో జరుగుతున్న మన ఊరు- మన బడి అభివృద్ధి పనులను సెక్టోరియల్ ఆఫీసర్ సుధీర్ బాబు సోమవారం పరిశీలించారు. వీటితో పాటు మధ్యాహ్న భోజనం, తరగతిలో ఫేస్ రికగ్నిషన్ ఐడీ రిజిస్ట్రేషన్ల తీరుతెన్నులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట హెచ్‌ఎం ఉమారాణి, ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, ఉదయ్‌కుమార్, రవికుమార్, సుందర్, మాధవి, మురళి, కృష్ణ, పీఈటీ రవీందర్ ఉన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

చెన్నారావుపేట : సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు వీఓఏలు సోమవారం ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ జీతాలు పెంచినందుకు, అలాగే రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఓఏలు ఆస్మా, మంజుల, ఆమని, కోమల, శ్యాంసుందర్, శరత్‌బాబు, బోళ్ల ఐలయ్య, డప్పు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మహర్దశ



సంగెం: సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే తండాలకు మహర్దశ లభించిందని ఎంపీపీ కళావతి అన్నారు. సోమవారం మండలంలోని బీకోజీనాయక్ తండాలో ఐటీడీఏ నిధులు రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తండాలకు రోడ్లు, ఇతర వసతులు లేక ఎన్నో అవస్థలు పడేవారన్నారు. సర్పంచ్ బానోత్ విద్యారాణి, ఎంపీటీసీ పద్మ, సొసైటీ డైరెక్టర్ కిషన్, పాల్గొన్నారు.

ఇంటింటికి పథకాలు అందజేయాలి

వర్ధన్నపేట: బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అర్హులైన వారందరికి అందజేయాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా, ఇల్లంద ఏఎంసీ చైర్మన్ స్వామి రాయుడు అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం బీసీ బంధు చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు.

ఆశ వర్కర్ల ముందస్తు అరెస్ట్

వర్ధన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆశ వర్కర్లు కలెక్టరేట్ ముట్టడించడానికి ప్రయత్నిస్తున్నారనే సమాచారం మేరకు వర్ధన్నపేట పోలీసులు వారిని ముందస్తు అరెస్ట్ చేశారు. ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు రమ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు అన్ని సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో అరుణ, భాగ్య, అనిత, సరిత ఉన్నారు.

శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు

చెన్నారావుపేట: మండలంలోని ఎల్లాయగూడెంలో సోమవారం శ్రీకృష్ణ భగవానుడిని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా కమిటి అధ్యక్షులు కిరణ్ ఆచారి, ఓం ప్రకాష్ మాట్లాడుతూ కృష్ణాష్టమిని పురస్కరించుకొని 6 రోజులు నిత్యపూజలు నిర్వహించినట్లు తెలిపారు.


నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నేతలు

నల్లబెల్లి: భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెక్కులు పంపిణీ చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేష్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని, లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలకు పాల్పడిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బొట్ల పవన్, వల్లే రమేష్, నాయకులు వేముల రాజు, కామెర పాపయ్య. కొయ్యడ కుమారస్వామి, వేముల భిక్షపతి, లక్ష్మీ, బోళ్ల నారాయణ, బోళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉద్యోగుల సమ్మె



డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

గీసుకొండ: తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని నేషనల్ హెల్త్ మిషన్(ఎన్ఎస్ఎం) కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కింద పలు కేటగిరీల్లో పని చేసే ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేశ్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీబాద్రివేణు, పద్మ, వంగరాజేశ్, స్పందన జ్యోత్న్న, రమాదేవి, జ్యోతి, అనూష తదితరులు పాల్గొన్నారు.